LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్ రైతు

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు
DR UTTHAMA ★★ HOTEL
♦ వెజిటేరియన్ భోజనం Rs. 59/-
♦ నాన్ వెజిటేరియన్ భోజనం Rs. 74/-
♦ ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ ఫుడ్‌తో బఫే లంచ్ రూ. 160/- లకే (అన్ని టాక్స్‌లతో కలిపి).
Signature Club Members only avail 20% Discount.
Phones : 317777 - 10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 72 | సంచిక : 49 | 30.11.2001 శుక్రవారం | 12 పేజీలు | విడిప్రతి : రూ.2.00లు | జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# బ్రద్దలౌతున్న అసమ్మతి అగ్నిపర్వతం!

తెలుగుదేశం కొంప కొల్లేరై పోయింది. కొండ నాలుకకు మందు వేస్తే వున్న నాలుక వూడినట్లు, జిప ఎన్నికలలో దెబ్బతిన్న ప్రతిష్ట పునరుద్ధరించుకోవడానికి ప్రయత్నిస్తే - అసలు పార్టీ అస్థిత్వమే అయోమయంలో పడి పోయింది. 26తేది జరిపిన మంత్రివర్గ విస్తరణ తర్వాత తెలుగుదేశంలో జరుగుతున్న పరిణామాలు ఆ పార్టీలోని వారికే భయాందోళనలు కలుగ జేస్తున్నాయి.

అందరి అభిప్రాయాలు స్వీకరించి, ఎమ్మెల్యేలతో చర్చలు జరిపి, మెజార్టీ అభిప్రాయం ప్రకారం తన మంత్రివర్గాన్ని పునర్నిర్మించుకోవాలని, తన పార్టీలో ప్రతిది ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్నట్లు లోకాన్ని నమ్మించాలని తాపత్రయపడ్డాడు చంద్రబాబు. కాని తానొకటి తలిస్తే దైవమొకటి తల్చిందన్నట్లు వున్నాయి తదనంతర పరిణామాలు.

## సిఎం, పిఎం కల్సి వ్రాశారా?

సమయం రాత్రి పన్నెండు గంటలు; స్థలం - ముఖ్యమంత్రి ఇల్లు; టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులంతా నిద్ర కళ్లతో ఎదురు చూస్తున్నారు, తమకు పిలుపు ఎప్పుడు వస్తుందా అని. ఇంతలోకి ఒక తెలుగు నేత ముఖ్య మంత్రి గదిలో నుంచి బయటకు వచ్చాడు. తనకు ఎదురు పడిన పొలిట్ బ్యూరో సభ్యులను చూసి - ఎందుకయ్యా

తొరవ 6వ పేజీలో

తెలుగుదేశం పార్టీలో అసమ్మతి అగ్నిపర్వతం బ్రద్ధలౌతున్నది. నిన్నటి వరకు పిల్లుల వలె అణిగిమణిగి మసలిన ఎమ్మెల్యేలు మంత్రివర్గ విస్తరణ ప్రక్క రోజు నుంచి పులులవలె గాండ్రిస్తున్నారు. ప్రతి జిల్లాలో తిరుగుబాటు పవనాలు తుఫాను గాలుల వలె జోరు మంటున్నాయి. కార్యకర్తలు కూడా అధినాయకత్వాన్ని సవాలు చేస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేదు ఈ అలజడి. హరికృష్ణ మోహన్‌బాబు, బాలకృష్ణ వంటి వారి తిరుగుబాటు సమయంలో కూడా చంద్రబాబు అధికార పీఠం ఇంతగా కదల బారలేదు.

విస్తరణకు ముఖ్యమంత్రి అనుసరించిన తీరే ఈ తిరుగుబాటులను ప్రేరేపించిందనడం నిజం. స్వాభావికంగా చంద్రబాబు తన నీడను కూడా తాను నమ్మడు. క్యాబినెట్ వంటి

## కోడెల కోసమేనా ఇండియాసిమెంట్ వార్త?

వున్నట్లుండి చంద్రబాబు అవినీతిని ఎండగడుతూ ఇండియా సిమెంట్ కంపెనీకి 200కోట్ల రూపాయల పన్నురాయితీ కల్పించిన కుంభకోణాన్ని ఈనాడు దినపత్రిక ప్రచురించడానికి కారణమేమి అని అందరూ బుర్రగోక్కుని మరీ ఆలోచించారు వారం రోజుల పాటు. మంత్రివర్గ విస్తరణలో ఆ రహస్యం బట్టబయలయ్యింది. కోడెల శివప్రసాద్‌కు

తొరవ 6వ పేజీలో

విషయాలలో ఎప్పుడూ ఇంకొకరి మాటకు చెవి ఇవ్వడు. కాని ఈసారి ఆ అనవాయితీ తప్పింది. పార్టీలో దుష్ట చతుష్టయంగా, గ్యాంగ్ ఆఫ్ ఫోర్‌గా పేరుపడిన నేతలు - జి.ఎం.సి. బాలయోగి, ఎర్రంనాయుడు, ఎనమల రామకృష్ణుడు, దేవేంద్రగౌడ్ ఒక ప్రక్క; శకుని మామను తలపించే రీతిలో తనకు గిట్టని వారిపై కుట్రలు పన్నడంలో సిద్ధహస్తుడైన ఐపిఎస్ అధికారి శివశంకర్ మరొక ప్రక్క చేరి చంద్రబాబును వివశుడ్ని చేశారు. మొత్తం మంత్రివర్గం ఏర్పాటు ఈ పంచ మహా పాపుల చేతుల మీదుగానే నడిచింది. వారి ఆగ్రహానికి గురైన వారికి పదవులు వూడాయి, అనుగ్రహం పొందిన వారిని మంత్రి

తొరవ 7వ పేజీలో

6వ మహా వార్షికోత్సవం
మీ అందరి ఆదరణ అభిమానాలతో
6 పట్టు వసంతాలు నింపుకొని
6వ వార్షికోత్సవం జరుపుకొంటున్న
శుభవేళ చందన బ్రదర్స్ మీకు అందించే
అపురూప కానుక
డిశంబరు 3వ తేది నుంచి
మహాగ్రాండ్ ఆఫర్
తగ్గింపు ధరల పండగ + కానుకల బొనాంజా!
కొనుగోలుపై రూ. 500/- ఆకర్షణీయమైన గిఫ్ట్

ఉచితం
కొనుగోలుపై రూ. 1000/- వెండి డాలర్ ఉచితం

మీ ఊహకందని అతి తక్కువ ధరలు, క్వాలిటీ, వెరైటీలతో మిమ్మల్ని ఆశ్చర్య పరిచే అత్యాధునిక డిజైన్లతో, మార్కెట్‌లో వేరెవ్వరూ ఇవ్వలేని మహా గ్రాండ్ ఆఫర్ తగ్గింపు ధరల పండగ కేవలం **చందన బ్రదర్స్**లో మాత్రమే.
3 తేది వార్షికోత్సవ సందర్భంగా ప్రతిఒక్కరికీ ఒక ఉచిత బహుమతి
కంచి పట్టుచీరలు, గద్వాల్, ఫ్యాన్సీ, హ్యాండ్‌లూమ్, సిల్క్స్ సింథటిక్, కాటన్ చీరలు అత్యంత తగ్గింపు ధరలకే
రెడీమేడ్స్, చుడీదార్స్, గాగ్రాచోళీ, పంజాబీ డ్రెస్సెస్‌లకు పెట్టింది పేరు
రేమాండ్స్, రెయిడ్ & టెయిలర్, తదితర ప్రఖ్యాత కంపెనీల సూటింగ్స్, షర్టింగ్స్‌పై అత్యంత తగ్గింపు ధరలు
మెగా గ్రాండ్ టెక్స్‌టైల్ షోరూమ్
చందన బ్రదర్స్
లేడీస్ & జెంట్స్ క్లాత్ షోరూమ్
జి.టి రోడ్, ఫోన్: 323420
నెల్లూరు
ALL BANK CARDS ACCEPTED

# ప్రభాకరరెడ్డికి వైశ్రాయ్ పాము కాటు - చంద్రమోహనరెడ్డికి అసమ్మతి తలపోటు!

నెల్లూరు జిల్లా మంత్రులతో మ్యూజికల్ ఛైర్ ఆట ఆడడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు అలవాటు. ఏ మంత్రినీ రెండేళ్లకు పైన వుంచడు. 1996 నుంచి అదే తంతు. అందువల్లే జిల్లాలో ఏడుగురు తెలుగుదేశం ఎమ్మెల్యేలు వుంటే అందులో ఐదుగురు మాజీ మంత్రులు. ఆదాల ప్రభాకరరెడ్డి విషయంలోనూ అదే శైలి అనుసరించాడు. 26వతేది జరిగిన మంత్రివర్గ విస్తరణలో ఆయన్ను కుర్చీ నుంచి లేపి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కూర్చోబెట్టాడు.

ప్రభాకరరెడ్డి విషయంలో ఈ మార్పు అనూహితం. మంత్రిగా ఆయన వివాదాస్పదుడు కాదు. అవినీతి, అధికార దుర్వినియోగం, ఆశ్రితపక్షపాతం వంటి అవలక్షణాలేమి లేని వాడు. జిల్లాకు ఏకైక మంత్రి అయినా ఎప్పుడు ఆ డాబు, దర్పం ప్రదర్శించలేదు. జిల్లా అధికారుల విషయంలో అంటీ ముట్టనట్లు వుండేవాడు. ఆయన హయాం అధికారులకు పండగ దినాలే. మంత్రి నుంచి ఫోన్ వచ్చేదే కాదు వారికి. వారు తనను కలువక పోయినా పట్టించుకునే వాడు కాదు. ప్రతిపక్షాలతోను అదే వైఖరి. కాంగ్రెస్, సిపిఎం వంటి ప్రతిపక్షాల వారు ఆయనతో ఒక రకంగా విసిగిపోయారనడం నిజం. ఏదో ఒక రచ్చ వుంటే ప్రతిపక్షాలకు మనుగడ. అందుకు ప్రభాకరరెడ్డి దగ్గర అవకాశమే లేదు. ఇంత వివాద రహితంగా, నొప్పింపక తానొవ్వక తప్పించుక తిరిగే నేర్పరిని ముఖ్యమంత్రి ఎందుకు వదులుకుంటాడు అన్న ధోరణిలో, ఈసారి నెల్లూరులో మార్పులేవీ వుండవని భావించారు.

25వతేది అర్ధరాత్రి హైదరాబాద్‌లోను అదే పరిస్థితి. జిల్లా ఎమ్మెల్యేలలో ఒక్క పరసారత్నం తప్ప అందరూ ముఖ్యమంత్రి దర్శనం చేసుకున్నారు. సోమిరెడ్డి తన గోడు విన్పించుకున్నాడు; నల్లపరెడ్డి ప్రసన్న - నాకు ఒక అవకాశం ఇచ్చి చూడండి, పార్టీని పటిష్టపరుస్తాను అని బ్రతిమలాడాడు; నన్ను కూడా ఒకసారి మాజీ మంత్రిని చేయండి సార్ -అని విన్నవించాడు ఉదయగిరి విజయరామరెడ్డి; బల్లి వూరకే వెళ్లి దండం పెట్టి వచ్చాడు; కావలి వేణుగోపాలరెడ్డి మాత్రం ప్రభాకరరెడ్డిని మార్చవద్దని సూచించాడు. వీరిలో ఒక్క సోమిరెడ్డి తప్ప - అందరూ ప్రభాకరరెడ్డిని కొనసాగించమని చెప్పడం వొసం. ఇంతమంది ఎమ్మెల్యేలు మద్దతు పలికిన తర్వాత మార్పు ఎందుకు వస్తుంది చెప్పండి?

నెల్లూరు ఎమ్మెల్యే రాజేశ్వరమ్మ ఈ దశలో చాలా కీలక పాత్ర పోషించింది. దిల్‌కుష్ అతిథి గృహంలో మకాం పెట్టారామె; ఆమెకు ఇంటెలిజెన్స్ ఐజి శివశంకర్‌తో సాన్నిహిత్యం జాస్తి. ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పించిన మహానుభావుడు కూడా ఆయనే; ఆ పాత పరిచయంతో శివశంకర్‌ను గెస్ట్‌హౌస్‌కు రప్పించి; సంతుష్టపర్చి, సుదీర్ఘ మంతనాలు జరిపారు. ఆదాల ప్రభాకరరెడ్డితో ఆమెకు



మంత్రిత్వం కాదిది - ముళ్ల కిరీటం!

వైరం. తన అత్తగారి వూరు కొత్తవంగల్లులో తుఫాన్ రిపేరు పనుల క్రింద లేని సిమెంటు రోడ్డుకు మరమ్మత్తుల పేరిట 18లక్షల బిల్లు పెట్టుకుని ఆరగించబోతే అడ్డుకొట్టాడని కడుపు మంట. ఆ కసి తీర్చుకోవడానికి శివశంకర్‌ను ప్రయోగించారామె.

అయితే మొదట మొదట ఈ ఎత్తులేవీ పారలేదు. రాత్రి 10 గంటల సమయంలో దాదాపుగా జాబితా సిద్ధమయ్యే దశలో ప్రభాకరరెడ్డి తొలగింపు ప్రస్తావన లేదు. అయితే కాళహస్తి గోపాలకృష్ణారెడ్డికి మంత్రిత్వం ఇస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించాడు ముఖ్యమంత్రి. అప్పటి వరకు గోపాలకృష్ణారెడ్డి కోసం తలక్రిందుల తపస్సు చేస్తుండిన వైశ్రాయ్ హోటల్ ప్రభాకరరెడ్డికి పెద్ద రిలీఫ్ దొరికింది. అంతే - మొత్తం కథ వింత వింత మలుపులు తిరగడం మొదలయ్యింది. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బాధ్యత తన భుజానకెత్తుకున్నాడాయన. ఎప్పటి నుంచి సిద్ధం చేసి వుండినాడో కాని, మంత్రి ప్రభాకరరెడ్డికి వ్యతిరేకంగా పత్రికలలో వచ్చిన వార్తల ఫైల్ వెలికి తీసి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎర్రంనాయుడు, దేవేంద్రగౌడ్, తుమ్మల నాగేశ్వరరావు, ఎనమల రామకృష్ణుడు వంటి వారందరినీ కదిలించాడు. నెల్లూరులో మంత్రి ప్రభాకరరెడ్డిని కొనసాగిస్తే తెలుగుదేశం అదృశ్యమై కాంగ్రెస్ బలపడిపోతుందని; ప్రభాకరరెడ్డి నలుగురు ఎమ్మెల్యేలకు కోటిన్నర రూపాయలు డబ్బు ఇచ్చి క్యాంప్ పెట్టివున్నాడని రకరకాల వాదనలు పుట్టించాడు. ఐజి శివశంకర్ ఈ అగ్నికి గాలిని జత చేశాడు. మెల్లగా చంద్రబాబు చెవి వరకు కోటిన్నర డబ్బు, క్యాంప్ వార్తలు తీసుకవెళ్లాడు. నెల్లూరు వంటి కీలకమైన జిల్లాలో సీనియర్ శాసనసభ్యుడు మంత్రిగా లేకుంటే పార్టీకి నష్టం అని పొలిట్ బ్యూరోలో ఉమ్మారెడ్డి చేత మాట్లాడించాడు. ఇంత మంది సీనియర్ నేతలు చెవిలో జోరీగల పలే చెప్పారు చేయడంతో ముఖ్యమంత్రికి కూడా దిక్కు తోచలేదు. వేకువన మూడున్నర గంటలకు చంద్రమోహన్‌రెడ్డికి పదవి ఇస్తున్నట్లు ప్రకటించేశారాయన.

అప్పటి వరకు అనుకున్న జాబితా ప్రకారం మంత్రి ప్రభాకరరెడ్డిని కొనసాగించి, కొత్తగా పరసా రత్నానికి అవకాశం ఇవ్వాలని నిర్ణయం జరిగి వుండింది. తిరుపతికి చెందిన శివప్రసాదును తొలగించడంతో పరసాకు ఛాన్స్ ఇవ్వాలనుకున్నాడు ముఖ్యమంత్రి. మొదటిసారి కూడా శివప్రసాద్, సరస్వతిల వల్లనే ఆయనకు చోటు దొరకలేదు. ఇప్పుడు సీట్ ఖాళీ అయ్యింది కాబట్టి పిల్చి కూర్చోమని చెప్పాలనుకున్నాడు. కాని మారిన ఈ రాజకీయ వాతావరణంలో పాపం పరసా అన్యాయం అయిపోయాడు.

ఈ వార్త వెలికిరాగానే జిల్లా ఎమ్మెల్యేలలో కోపం కట్టలు తెంచుకుంది.

తరువాత 7వ పేజీలో


# హోటల్ అభిరామ్ :: నెల్లూరు

ప్రారంభోత్సవ ఆహ్వానము



Er. G. SUDHAKAR
Engineer & Architect
S.R. BUILDERS :: NELLORE - 1
Ph: (O) 327676, (R) 325712, Cell : 98481-70176

5.12.2001 తేది బుధవారం ఉదయం 10.25 గంటలకు

ప్రారంభకులు

శ్రీ అనంతరాము, I.A.S., జిల్లా కలెక్టరు మరియు మేజిస్ట్రేటు, నెల్లూరు

ముఖ్య అతిథులు

శ్రీ ఆనం వివేకానందరెడ్డి, ఎమ్మెల్యే, నెల్లూరు
శ్రీమతి టి. అనూరాధ, మునిసిపల్ ఛేర్‌పర్సన్, నెల్లూరు
శ్రీ ఆనం రామ్‌నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే, రాపూరు
శ్రీ ఆర్. సుబ్బారావు, బ్రాంచి మేనేజర్, SFC., నెల్లూరు

*Special Features of our Hotel:* • All Visa & Master cards are accepted • Multi cuisine Restaurant • A/c Bar & Restaurant attached • Conference Hall, Cordless Mike, Collar Mike, OHP, Slide Projector, T.V. & V.C.R., V.C.D. on rental • Travelling tickets can be arranged on request (Train, Bus & Air Way) • Car on rental • Laundry service available • Direct dial facility available • Two elevators facility • 24 hrs. cable connected T.V. • Advance booking on payment only • Andhra Pradesh luxury tax 5% • Centralised A/c at resonable rates • Doctor on Call • Spacious Car Park

ఇదే మా స్వంత పిలుపుగా భావించి, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, మమ్ము ఆశీర్వదించమని ప్రార్థిస్తూ...

HOTEL Abhiram

D.No. 29/931 & 932, Near Madras Bus Stand, Nellore - 3, Ph: 347477 - 6 Lines; Fax: 317130

పి. శ్రీరాములు, B.Com.,
పి. శ్రీనివాసరావు, M.C.A.,
పి.వి. ఆనందకిషోర్, M.B.A.

# జీపుమాయం-అంతాగోప్యం

నెల్లూరు అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో వున్న ఎస్సీ కార్పొరేషన్ ఆఫీసులోని జీపు (నెం.6400) కొద్ది రోజుల క్రిందట మాయమయ్యింది. జీపు మాయమై ఐదు నెలలైనా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు పోలీసులకు కూడా

## ఎస్సీ కార్పొరేషన్‌లో తేలుకుట్టిన దొంగలు

ఫిర్యాదు చేయలేదు. ఈ కార్యాలయంలోని జీపు చెడిపోయిందని దాన్ని డ్రైవర్ కార్యాలయంలో తెచ్చిపెట్టేశాడు. అధికారులు జీపును రిపేరు చేయించలేదు. ఒకానొకరాత్రి జీపు మాయమై పోయింది. డ్రైవరే జీపును మాయం చేసి వుంటాడని ఆఫీసులో కొందరంటున్నారు. ఈ విషయం బయటకు పొక్కకుండా డ్రైవర్‌ను డిప్యూటేషన్‌పై పౌర సరఫరాల కార్యాలయానికి బదలీ చేసి అధికారులు గమ్మునున్నారు. ఉన్నతాధికారులు విచారణ జరిపిస్తే జీపు ఎవరు మాయం చేశారన్నది బయటపడుతుంది.

## ఈ స్టేషన్లలోని పోలీసుల తీరేవేరు

వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి పోలీస్ స్టేషన్లలోని పోలీసుల పనితీరే వేరుగా వుంది. ఫిర్యాదు అందగానే ఉరుకులు పరుగుల మీద రంగంలోకి దిగి నిందితులను అదుపులోకి తీసుకొని రాజీ బేరాలు మొదలు పెడుతున్నారు. ఎవరు ఎక్కువగా పోలీసులకు లంచాలు చెల్లిస్తారో వారివైపే న్యాయం చెబుతున్నారు. బాలాయపల్లి స్టేషన్‌లో మామూళ్ల విషయమై పోలీసుల మధ్య నిత్యం జగడమే. డక్కిలి పోలీసులైతే ఎర్రచందనపు దుంగల వ్యాపారాన్ని చేసుకొంటున్నారు. ఈ ప్రాంతంలోని అడవుల్లో దొరికే విలువైన ఎర్రచందనాన్ని పోలీసులు సేకరించి ఫర్నీచర్ చేయించి వీటిని అమ్ముకొని సొమ్ము చేసుకొంటున్నారు. వెంకటగిరి పోలీస్‌స్టేషన్ కొత్తగా నిర్మిం

తరువ 8వ పేజీలో

# కోడూరు రోడ్డు కంచికెళ్లిందా?

వెంకటగిరి - కోడూరు రోడ్డు నిర్మాణపు పనులు గత పదేళ్ల నుంచి పెండింగ్‌లో వున్నాయి. నేదురుమల్లి జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రిగా వుండగా ఈ రోడ్డు నిర్మాణానికి 1992లో రెండు కోట్లా 95లక్షలు మంజూరు చేయించారు. అటవీ శాఖాధికారులు ఈ రోడ్డు నిర్మాణానికి క్లియరెన్స్ ఇవ్వకపోవడం వల్ల పదేళ్లుగా ఈ రోడ్డు పని పూర్తి కాలేదు. వెంకటగిరి నుంచి పాళెం కోట వద్దగల 6.5 కిలోమీటర్ వరకు ఈ రోడ్డును నిర్మించారు. ఇక్కడి నుంచి ప్లెయిన్ రిజర్వు ఫారెస్ట్ 10.791 కిలోమీటర్లుంది. అక్కడ నుంచి 21.341 కిలోమీటరు వరకు రిజర్వు ఫారెస్ట్‌లో ఘాట్ రోడ్డు వేయాలి. దీని కోసం 1992లోనే నెల్లూరులోని ఆర్అండ్‌బి

## పదేళ్లుగా పడకేసిన ఫైలు

శాఖకు కోటి ఆరు లక్షలు, కడప జిల్లాలో కోటి 60లక్షలు మంజూరు చేశారు. కడప జిల్లా కోడూరు ఆనుకొని వున్న రిజర్వు ఫారెస్టు వరకు రోడ్డును నిర్మించారు. కొండలపై రిజర్వు ఫారెస్ట్ నిర్మాణానికి అటవీశాఖ తొలుత అభ్యంతర పెట్టినా ప్రస్తుతం ఒప్పుకొందని గతంలో ఆర్అండ్‌బి మంత్రిగా పనిచేసిన కె.విజయరామారావు చెప్పారు. కోడూరు రోడ్డు నిర్మాణానికి ఇటీవల అదనపు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ చెప్పారు. వెంకటగిరి - కోడూరు రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో వస్త్ర వ్యాపారం పెరుగుతుంది. నెల్లూరు, కడప జిల్లాల మధ్య సంబంధాలు మెరుగవుతాయి. ఈ రోడ్డు నిర్మిస్తే కేవలం 26 కిలోమీటర్లు దాటితే కడప జిల్లాలో అడుగిడవచ్చు. ఈ రోడ్డు పనులు మొదలిడితే గత మూడేళ్లుగా పంటలు పండక అల్లాడుతున్నా వెంకటగిరి నియోజకవర్గంలోని కూలీలకు పనులు కూడ దొరుకు తాయి. పనులు తక్షణం మొదలిట్టేందుకు జిల్లా కొత్త మంత్రి చొరవ చూపించాల్సి వుంది.

## లేబూరులో ఇద్దరికి అతిసార వ్యాధి

ఇందుకూరుపేట మండలం లేబూరు బిట్-1 గ్రామ పరిధిలోని ఆవుల పెంట, ఎస్‌టి కాలనీలకు చెందిన ఇద్దరు పిల్లలకు అతిసార వ్యాధి సోకింది. ఈ పిల్లలను లేబూరు ఉపసర్పంచ్

తరువ 8వ పేజీలో

# ఇదో సర్కార్ దురాక్రమణ

జిల్లావార్తలు

నెల్లూరు పట్టణ నడిబొడ్డులోని స్థలాన్ని తమ స్వంతం చేసుకోను రెండు ప్రభుత్వ శాఖలు పోటీపడడం విచిత్ర మనిపిస్తుంది. మినీబైపాసు రోడ్డులో సర్వేపల్లి కాలువ ప్రక్కన ఒకటిన్నర ఎకరా పిడబ్ల్యుడి స్థలం వుంది. ఈ స్థలంలో పచ్చదనం పరిశుభ్రం కార్యక్రమంలో భాగంగా చెట్లు పెంచుతూ ఈ స్థలాన్ని ఎవరు దురాక్రమించకుండా, తామే పంచుకోవాలన్న దురాలోచనలో పిడబ్ల్యుడి ఉద్యోగులున్నారు. బుధవారం ఈ స్థలంలో పోలీస్ అవుట్ పోస్ట్ పెట్టాలని ఈ ప్రాంతంలో వున్న చెట్లను కొట్టివేయను పోలీసులు వెళ్లగా, పిడబ్ల్యుడి సిబ్బంది అడ్డుకొన్నారు. ఈ స్థలంలో రామలింగాపురం పిడబ్ల్యుడి కార్యాలయంలో పనిచేసే లస్కర్లు, వర్క్ ఇన్స్‌పెక్టర్లకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించమని పాత కలెక్టర్ శ్రీలక్ష్మి కోరామని ఆమె ఒప్పుకొన్నారని పిడబ్ల్యుడి కార్యాలయంలోని సిబ్బంది చెబుతున్నారు. కొత్త కలెక్టర్ ఈ స్థలంలో పోలీసు అవుట్ పోస్ట్ నిర్మించుకోమన్నారని పోలీసులు చెబుతున్నారు. సర్వేపల్లి కాలువ ప్రక్కన ఆత్మకూరు బస్టాండ్ వద్ద నుంచి తెలుగుదేశం పార్టీ ఆఫీసు కడుతున్న ప్రాంతం వరకు కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని సిపిఎం పార్టీ, దాని అనుబంధ సంఘాలు, వివిధ పార్టీల పేరుతో కారు

తరువ 8వ పేజీలో


ప్రారంభోత్సవ ఆహ్వానము



## శ్రీ విఘ్నేశ్వర వైన్స్ A/c బార్ & రెస్టారెంట్

పొగతోట సెంటర్, చందన శారీమందిర్ ఎదురుగా, ట్రంకురోడ్డు, నెల్లూరు . 1

**సింహపురీయులకు అత్యాధునిక సౌకర్యాలతో, నెల్లూరు నడిబొడ్డులో, అత్యంత తగ్గింపు ధరలతో స్వాగతం పలుకుతోంది.**

శుభప్రారంభం : డిసెంబరు 2వ తేది ఉదయం 10.35 గంటలకు

### మా ప్రత్యేకతలు

- ఎయిర్ కండీషన్డ్ బార్
- క్విక్ సర్వీసింగ్
- ఆహ్లాదకరమైన సంగీతం మరియు కలర్ టి.వి.
- సాదరంగా ఆహ్వానించి సంతృప్తి పరిచే సిబ్బంది.
- నెల్లూరు రుచులతో వంటకాలు
- రూఫ్ గార్డెన్ సౌకర్యం



డిసెంబర్ 2వ తేది ఉదయం 10.35 నుండి 12.25 గంటల మధ్య
శ్రీ విఘ్నేశ్వర పూజ.
ఈ పూజకు మిత్రులు, శ్రేయోభిలాషులు, ఖాతాదారులు విచ్చేసి మమ్ము ఆశీర్వదించ ప్రార్థన.

మిమ్మల్ని స్వాగతిస్తూ...
ఎద్దల సతీష్ రెడ్డి
(చిట్టి)

# నక్కతోక తొక్కిన జ్యోతిక

నగ్మా సోదరి జ్యోతిక తమిళంలో బాగా డిమాండ్ వున్న హీరోయిన్. ఆమెను తమ సినిమాల్లో నటించమని బతిమిలాడే వారు జాస్తి కావడంతో పెద్ద మొత్తంలో పారితోషికం అడుగుతుంది. ఒన్‌ట్రూత్ చిత్రంలో నటించడానికి ఆమె 80లక్షల రూపాయలు అడగడం ప్రస్తుతం చెన్నైలో చర్చనీయాంశమైంది. ఈ విషయమై జ్యోతిక మాట్లాడుతూ నాకు మొదట్నుంచీ ఈ చిత్రంలో నటించ డానికి ఇష్టం లేదు. ఈ విషయం ఎలా చెప్పాలో తెలియక ఎక్కువ పారితోషికం అడిగాను. అంతెక్కువ చెప్పినా కూడా ఇవ్వడానికి నిర్మాతలు ఒప్పుకొన్నారని వివరించింది. ప్రస్తుతం జ్యోతిక యాడ్‌లలో మోడల్‌గా నటించను ఇరవై ఐదు లక్షలు తీసుకొంటుంది.

## అందమైన ఊహల్లో విహరిస్తుంటాను

తెలుగులో మూడే మూడు చిత్రాలు చిత్రం, బావనచ్చాడు, మనసంతా నువ్వే చిత్రాల్లో మాత్రమే నటించినా ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకొంది హీరోయిన్ రీమాసేన్.

## డబ్బు మీద డబ్బు

బాలకృష్ణ సరసన నటిస్తున్న రీమాసేన్ షూటింగ్ గ్యాప్‌లో మాట్లాడుతూ తాను అందమైన కలలు కంటుంటానంది. కలల్లో నా ఊహలకు రాయంచ రెక్కలు తొడిగి గగనాంచలంలోకి వదలుతాను. కలలతో చెలిమి చేయడంతోబాటు నా మనసు చెప్పినట్లు నడుచుకొంటుంటాను. జీవన పథంలో కావాలను కొన్న దాని వెనుకపడి పరుగులు తీయడం నాకు అలవాటులేదు. కానీ కోరుకోకుండానే అన్నీ దొరికాయి. ఇప్పుడిప్పుడే నటిగా స్థిరపడుతున్నందు వల్ల మరో ఐదేళ్లవరకు పెళ్లి చేసుకొనే ఆలోచనే లేదని రీమాసేన్ తేల్చి చెప్పేసింది.

## అన్నింటికీ నేను రెడీ!

చెన్నై మాజీ మిస్ త్రిషా ప్రస్తుతం చెన్నైలో నంబర్ వన్ మోడల్. ఇప్పటి వరకు ఆమె వందకు పైగా సంస్థలకు మోడల్‌గా పని చేయడంతోపాటు, యాక్టై ఫ్యాషన్ షోల్లోనూ పాల్గొంది. సినిమాల్లో నటించాలన్న కోరికతో ఒకేసారి నాలుగు చిత్రాలను ఒప్పుకొంది. వచ్చే ఏడాది ఈ చిత్రాలన్నీ ప్రారంభమవుతాయి. యువ ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు మినిస్కర్ట్, స్విమ్ సూట్ వంటి డ్రెస్‌లు వేసుకోను సదా సిద్ధమంటుంది త్రిషా.



భార్గవ్ ఆర్ట్స్ తీస్తున్న జానపద చిత్రంలో బాలకృష్ణ

# వీడెక్కడి మొగుడండీ! భలే నవ్వించాడు!!

**చిత్రసమీక్ష**

**గ్రిద్దలూరు గోపాలరావు**

"వీడెక్కడి మొగుడండి" చిత్రాన్ని దర్శకుడు ఇ.వి.వి.సత్యనారాయణ ఆది నుంచి అంతం వరకు వినోదాత్మకంగా తీర్చాడు. ఇందుకు నటీనటులు సాంకేతిక వర్గం కలగలిసిపోయి పూర్తిగా సహకరించారు. శ్రీరామ్ (వేణు) పెళ్లి చేసుకోకూడదని నిర్ణయించుకుంటాడు. ఫామ్‌హౌస్‌లో పండ్లు విక్రయించే ఈ యువకుడికి స్త్రీలంటె ఏవగింపని. అందుకే పెండ్లికి ఇష్టపడటం లేదని అందరూ అనుకుంటారు. అతని అన్నయ్యకు (చంద్రమోహన్) పెళ్లవుతుంది. కాని పిల్లలు పుట్టరు. తమ్ముడు శ్రీరామ్ పెళ్లి చేసుకొంటే అతనికి బిడ్డలు కలిగితే ఆ బిడ్డలతో ఆడుకుంటూ హాయిగా వుండొచ్చనుకుంటాడు అన్నయ్య. అందుకోసం వెంటనే పెళ్లి చేసుకోమని శ్రీరామ్‌ను కోరుతుంటాడు. వయసు పెరిగిపోతూ వుంది కాబట్టి త్వరగా పెళ్లిచేసుకోమని తండ్రి కూడా శ్రీరామ్ మీద ఒత్తిడి తీసుకొస్తుంటాడు. కాని శ్రీరామ్ పెళ్లికి ఒప్పుకోడు. తండ్రి పెళ్లి సంబంధాలు తెస్తూ వుంటాడు. శ్రీరామ్ వాటిని చెడగొట్టూ వుంటాడు. తండ్రికి, అన్నకు శ్రీరామ్ పెళ్లి ఒక సమస్యగా తయారవుతుంది.

ఒక అమ్మాయి (శృతిరాజ్) శ్రీరామ్‌ను ప్రేమిస్తుంది. అతను ఆమె ప్రేమను తిరస్కరించినా, నిన్ను తప్పక నేను పెళ్లాడుతాను అంటూ అతని వెంట పడుతుంది. అతని తండ్రిని బ్రతిమాలుకుంటుంది. అతన్ని బలవంతంగా అందరూ కల్సి పెళ్లికి ఒప్పిస్తారు. అతని పెళ్లి అయిష్టంగా ఆ అమ్మాయితో జరుగుతుంది. నా పెళ్లయితే చేశారుగాని నాచేత శోభనం జరిపించలేరు అని మొండికేస్తాడు. భార్యను ముట్టకుండా వుండాలని ఎంతో ప్రయత్నిస్తాడు. ఆఖరకు ఆమెను ముట్టక తప్పలేదు. భార్య నెలతప్పటం, బిడ్డ పుట్టటం జరిగిపోతాయి. ఇది కె.సుభాష్ వ్రాసిన కథ. కథ రీతిలో కొత్తదనం లేకపోయినా కథనం యొక్క తీరు, దర్శకుని కొత్త భావాల మార్పుతో నేర్పుగా సాగి చిత్రం ఆద్యంతం ఆసక్తి కలిగిస్తుంది.

మరుధూరి రాజా మాటలు హాస్య ధోరణిలో సాగి బాగా చమత్కరించాయి. మాటల్లో సెంటిమెంటు సంతరించుకొని తళుక్కుమంది. నవకాంత్ కెమెరా చిత్రాన్నంతా అందంగా చూపింది. నృత్యాలకు వన్నె కూర్చింది. కోటి సంగీతంలో వాయిద్యాల హోరు వల్ల పాటలు కొన్ని చోట్ల సరిగ్గా వినపడలేదు.

వేణు సందర్భానుసారంగా ముఖంలో మంచి కదలికలు చూపాడు. పెళ్లి సంబంధాలను ఎప్పటికప్పుడు చెడగొట్టి ఆనందం పొందినప్పుడు, పెళ్లి కుదిరినప్పుడు అదొక చెంపపెట్టుగా తగిలినప్పుడు, శోభనం జరగకుండా మొండికేసినప్పుడు, భార్యను ముట్టుకోకుండా తిప్పలుపడ్డప్పుడు వేణు చక్కగా నటించాడు. శృతిరాజ్ అందచందాలతో ఆకర్షణీయంగా వుంది. ప్రేమ సన్నివేశాల్లో ఆమె కదలికలు కమ్మగా వున్నాయి. భర్తను ముట్టుకుంటూ నానా తిప్పలు పెట్టి అతన్ని లోకట్టుకునే సన్నివేశాల్లో చలాకీగా కనిపించింది. అన్నగా చంద్రమోహన్ పిల్లలు వీర్యపుష్టి

తొరువ 11వ పేజీలో

# ఎవర్నీ లెక్క చేయను

**హైదరాబాద్ సినిమా వార్తలు**

మిస్ యూనివర్స్ సుస్మితాసేన్ ఏ విషయాన్నైనా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడుతుంది. సినిమా పరిశ్రమలో నా స్థానం నంబర్‌వన్ నుంచి టెన్ వరకు ఎక్కడున్నా ఫర్వాలేదు. ఉండకపోయినా వచ్చిన ఇబ్బంది లేదంటుంది. పరిశ్రమలో మోలా గుండె నిబ్బరం గలవాళ్లు తక్కువంటే; మొదట్నుంచీ తన పద్ధతే అంతంటుంది. ఏం చేయాలను కొంటే అదే చేస్తాను. ఏమనిపిస్తే అదే అంటాను. కాని సినీపరిశ్రమలో మొహానికి, మనసుకు రంగులు వేసుకొని, ముసుగులు వేసుకొని బతకాలి. నాకది నచ్చదు. బతికేది కొన్నాళ్లే; అందువల్ల సుఖంగా జీవితం కొనసాగి పోవాలన్నదే తన కోరికంటుంది సుస్మితా.

## ఆయుర్వేద చికిత్సలో రజనీ, మోహన్‌బాబు

నటులెవరూ చేయని పనులు చేసి తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ తరచూ వార్తలలోకి ఎక్కుతుంటారు. ఇటీవల వరకు సినిమా... సినిమాకు మధ్య గ్యాప్‌లో హిమాలయాలకు వెళ్లి అక్కడి ఆశ్రమాల్లో సేద దీరివచ్చే రజనీకాంత్ ఈ ఏడాది రూటు మార్చారు. ఉల్లాసం, యవ్వనోత్సాహం ఇనుమడింప చేసుకోను కేరళలోని పెరింగాడులో ఆయుర్వేద చికిత్సా కేంద్రంలో చేరారాయన. ఇక్కడ చేరి చికిత్సపొంది ఉత్సాహంతో ఉరకలేస్తున్న మోహన్‌లాల్ సూచనల మేరకు రజనీకాంత్ ఇక్కడకు వచ్చారు. తోడుగా

తొరువ 11వ పేజీలో



# సప్తమ వర్ధంతి

మా అభివృద్ధికి కారకురాలు

## గున్నంరెడ్డి సరోజనమ్మ గారు

పరమపదించి 4.12.2001 తేదికి ఏడు సంవత్సరాలు పూర్తవుతాయి.
సప్తమ వర్ధంతి సందర్భంలో వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కుమారులు ... కోడళ్లు

డాక్టర్ జి. కొండారెడ్డి, దంతవైద్యులు ... పద్మావతమ్మ
జి. రఘురామిరెడ్డి ... శ్రీనివాసమ్మ

మనుమలు ... మనుమరాండ్రు

హరికిశోర్ రెడ్డి, కృష్ణకిశోర్ రెడ్డి (అమెరికా), మదన్‌మోహన్ రెడ్డి,
డాక్టర్ ఎర్రంరెడ్డి ప్రసాద్ రెడ్డి, మమత

Registered : RN 1156 / 57
No. Plg. / RNP / 52 / 8 / 2000



# శ్రద్ధాంజలి

పరోపకారానికి ప్రతిరూపం
దాతృత్వానికి మరో రూపం
మానవత్వానికి మార్గదర్శకం
సుబ్బరామన్న జీవితం

జననం 26.11.1947



మరణం 1.12.1995

## కీ॥శే॥ శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి గారు

ఒంగోలు పార్లమెంటు మాజీ సభ్యులు

**ఆరవ వర్ధంతి**

సందర్భంగా వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ...

**కుటుంబసభ్యులు మరియు అభిమానులు**

1.12.2001 తేది శనివారం ఉదయం 11 గంటల నుండి నెల్లూరు, రంగనాయకులపేటలోని శ్రీ రాఘవ కళ్యాణ మండపము నందు అన్నదాన కార్యక్రమము జరుగును.